## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకుంటున్న ముస్లీ సోదరులకు శుభాకాంక్షలు: ఎస్సై శ్రీనివాస్




**మిడ్జిల్ మే 28 (వార్త పత్రిక ):** బక్రీద్ పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, పరస్పర సౌభ్రాతృత్వంతో జరుపుకోవాలని మిడ్జిల్ ఎసై శ్రీనివాస్ సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ఖుర్బానీ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించాలని, వ్యర్థాలను ఇంటి బయట లేదా రోడ్ల పక్కన వేయకుండా గ్రామ పంచాయతీ వాహనాలలో మాత్రమే వేయాలని సూచించారు.సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు, తప్పుడు ప్రచారాలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే సందేశాలు షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సప్, ఫేస్బుక్ ,ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలపై పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.
ఈద్గాలు, మజీదుల వద్ద గత వారం రోజులుగా టోల్ గేట్ దగ్గర తనిఖీలు చేసి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఎస్సై శ్రీనివాస్ సూచించారు.

## బక్రీద్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు**



**వార్త పత్రిక షాద్నగర్ మే28:** పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈద్గా ప్రాంతంలో గురువారం ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఈసీ నెంబర్ ఇలియాజ్, ప్రింట్ మీడియా కార్యవర్గ సభ్యుడు సమి, మాజీ ఎమ్మెల్యే కిష్టయ్య, మున్సిపల్ చైర్మన్ బస్వము, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, ముబారక్, ఇబ్రహీం, ఖదీర్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.అలాగే పోలీస్ అధికారులు ఏసీపీ, సీఐ, ట్రాఫిక్ ఎస్ఐ శంకరయ్యతో పాటు పలువురు రాజకీయ నాయకులు, అధికారులు హాజరై ముస్లిం సోదరులతో కలిసి పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు.సోదరభావం, శాంతి, సామరస్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు.

## నందమూరి తారక రామారావు, 103, వా జయంతి జరుపుకున్న కమిటీ సభ్యులు, మధుసూదన్ రెడ్డి



**వార్తాపత్రిక,28/5/2026/నారాయణపేట జిల్లా :** మక్తల్ నియోజకవర్గం మక్తల్ మున్సిపాలిటీ నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 103వ జయంతి జరుపుకోవడం జరిగింది సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే నినాదంతో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగోడు గొంతుని ఢిల్లీకి వినిపించిన యుగపురుషుడు పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వాన్ని ప్రజలకు దగ్గరికి తీసుకెళ్లి నాయకుడు ప్రజల మనిషి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రివర్యులు అన్నగారు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి నూటమూడవ జయంతి సందర్భంగా అన్నగారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం అడక్ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

### కరాటే లో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించిన తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు



**నారాయణపేట జిల్లా :** కృష్ణ గోకులం స్కూల్ ఆవరణలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ సీనియర్ కరాటే మాస్టర్ అశోక్ తో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కరాటేలో ఉత్తీర్ణత సాధించి బ్లాక్ బెల్ట్ సాధించారు. కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన రిత్విక్ అద్వైత్, రాజేశ్వరి, స్రవంతి, శివ శంకర్, అఖిల్, భవిష్ నాయుడు, అభిరామ్, అర్జున్, లావణ్య, భీమేష్ లను తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ మరియు సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, స్థానిక కరాటే మాస్టర్ అశోక్, మాస్టర్ శివకుమార్ యాదవ్, బాలరాజ్ కానిస్టేబుల్, ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తాం పార్టీని బలోపేతం చేస్తాం



**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :** ములుగు జిల్లా కేంద్రంలో నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా దేవానాయక్ సలీం ఎన్టీఆర్ ఫొటోకు పూల మాలలు వేసి ఘనం గా శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు ములుగు జిల్లాలో ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడం కోసం గ్రామ గ్రామాన తెలుగు దేశం పార్టీ నిర్మాణం చేపట్టి పార్టీని బలోపేతం చేస్తాం ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని దేవా నాయక్ సలీం పాషా లు తెలిపారు

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలి

**- పెద్దగోని మౌనిక గౌడ్**



**చౌటుప్పల్, మే 28(వార్త పత్రిక);** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని, ప్రజా సమస్యలపై పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి అని కాంగ్రెస్ అధిష్టానానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ ప్రస్థానం ప్రారంభించినప్పటి నుండి రాజగోపాల్ రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజానాయకుడిగా ఎదిగారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామస్థాయి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఆపద వున్న వారిని ఆదుకోవడం లో తెలంగాణ రాష్ట్రం లో రాజగోపాల్ రెడ్డి గారు మొదటి నాయకుడని,అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో చురుకుగా వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పెద్దగోని మౌనిక గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై ధైర్యంగా గళమెత్తిన నాయకుడిగా రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజల సమస్యలను తన సమస్యగా భావించే,యువతకు చేరువైన నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడికి మంత్రి పదవి ఇస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే పేద ప్రజలకు ఆపద్బాంధవుడుగా ఉన్న ఏకైక శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానంని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేసారు

# షాద్ నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు

- **షాద్ నగర్ బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం.**
- **ఎన్టీఆర్ ఓ యుగ పురుషుడు, ఆయనకు భారత రత్న పురస్కారం ఇవ్వాలి**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించటం శు భసూచకం.**
- **కమ్మ సేవా సమితి డివిజన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు**





**వార్త పత్రిక షాద్ నగర్ మే28:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పరిధిలోని ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు 103 వ జయంతి వేడుకలను షాద్ నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు పాతూరి వెంకటరావు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం షాద్ నగర్ బస్టాండ్ ఆవరణలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1100 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమ్మ సేవా సమితి షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు మాట్లాడుతూ.. తెలుగునేల పులకించి పోయే తెలుగు బిడ్డ, తెలుగు ప్రజలందరి చేత అన్నగారు అనిపిలిపించుకున్న మహానేత, దక్షిణ భారతదేశంలో పుట్టిన ముద్దుబిడ్డ చరిత్ర మరువని యుగపురుషుడు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని తెలుగు నేల ఉన్నంత వరకూ ఆయన చిరస్మరణీయుడనీ, తెలుగు వారి సామాజిక రాజకీయ జీవనంలో ఎన్టీఆర్ది ఓ కీలక ఘట్టం అనీ ఆ మహానాయకుడి శత జయంతి ఉత్సవాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకుంటున్నారనీ కొనియాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ఆయన చేసిన గొప్ప సేవలను తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని కొనియాడారు. ఆయన ఆలోచనలు అజరామరం.. ఆయన నాయకత్వం అద్భుతాల నిలయం.. ఆయన దారి అనితరసాధ్యం.. అంటూ కీర్తించారు. భారతీయ సినిమాపైనే కాకుండా దేశ రాజకీయాల్లోనూ చెరగని ముద్రవేసి తనదైన చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అనీ, కృషి ఉంటే మనుషులు రుషులవుతారనే పదానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచి చరిత్రలో యుగ పురుషుడిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ శత జయంతి అందరికీ పండగ లాంటిదని అన్నారు. ఆయనకు గౌరవ ప్రదమైన భారత రత్న పురస్కారం ఇవ్వాలి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం నాడు అమీర్పేట మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించటం సంతోషంగా ఉందని , కమ్మ సేవా సమితి తరుపున ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు బందారుపల్లి నాగేశ్వర రావు, కొర్రపాటి శ్రీనివాస్ రావు, పాతూరి సత్యనారాయణ, పినపాక ప్రభాకర్ , గుదే వసంత రావు, పాతూరి బ్రహ్మయ్య , వట్టికొండ ఎర్రయ్య, మక్కపాటి మల్లేశ్వర రావు, నువ్వుల నాగేశ్వరరావు, ఆలపాటి పూర్ణ, కొడాలి సురేష్, కృష్ణారావు, కిలారు సాంబయ్య, సంజీవ రావు, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, నాగేశ్వర రావు, కోటేశ్వర రావు, కట్టా అప్పారావు, గుదే మస్తాన్ రావు, మలినేని శ్రీను , కట్టా హరి, కొత్త ప్రభాకర్, కొర్రపాటి శ్రీనివాస్, జొన్నలగడ్డ శ్రీనివాస్, యడ్ల శ్రీనివాస్ , కట్టా హరి, బొల్లినేని కోటేశ్వర్ రావు, పేరం అనిల్ , కనుమూరి రమేష్, కొర్రపాటి వెంకట్రావు, ఆలూరి శ్రీనివాస్, బ్రహ్మయ్య చౌదరి, మాధవ రావు. బాలయ్య, వెంకటేశ్వర రావు . నువ్వుల నాగేశ్వర్రావు, నువ్వుల వెంకటేశ్వర రావు , శశి, పాతూరి రఘు, పాతూరి విద్యాసాగర్, మక్కపాటి సతీష్ , సిరిపురపు వెంకటరమణ, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# కేంద్రం ప్రకటించిన ఎంఎస్పీ ఉత్తర్వుల ప్రతులను దగ్ధం చేసిన రైతు సంఘాలు




**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 28(ప్రతినిధి: బోడ.శ్రీకాంత్) :-** స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం గిట్టుబాటు ధర ఇవ్వాలి:ఏఐకేఎంఎస్ డిమాండ్-మే 27 నుండి 31 వరకు గ్రామగ్రామాన నిరసనలకు సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కే ఎమ్)పిలుపుకేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 14 రకాల ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదని, ఇది దేశ రైతాంగాన్ని వంచించడమేనని రైతు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కె ఎం)ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ఎంఎస్పీ ఆర్డర్ ప్రతులను వివిధ రైతు సంఘాల నాయకులు ఉమ్మడిగా దగ్ధం చేశారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్)మండల అధ్యక్షులు గుగులోత్ రామచంద్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచందర్ మాటాడుతూ...ఎన్నికల ముందు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అనుగుణంగా కనీస మద్దతు ధర ప్రకటించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.దేశంలో విత్తనాలు,ఎ రువులు,ఎరుగుల మందులు,పెట్రోల్,డీజిల్ ధరలు ఆకాశాన్న ంటుతుంటే,దానికి అనుగుణంగా కాకుండా ప్రభుత్వం ప్రకటించిన అరకొర ధరలు"గొర్రె తోక బెత్తెడు"చందంగా ఉన్నా యని ఆవేదన వ్యక్తం చేశారు.సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిన తరుణంలో ఈ ధరలతో రైతులు మరింత అప్పులపాల వుతారని ఆందోళన వ్యక్తం చేశారు.రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 27 నుండి 31 వరకు మండలంలోని ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మద్దతు ధర ఆర్డర్ కాపీలను తగులబెట్టి,నిరసనలు తెలపాలని వారు రైతాంగానికి పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు బానోత్ వెంకట రామ్,ఆంగోత్ బాలు,మహిళా సంఘం మండల అధ్యక్షురాలు గుగులోత్ సోని తదితర ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారం అడవంతాఆగ,,మాగం,,,!!

- **చెత్త,చెదారంలోనె భక్తులు వంటా వార్పు,,,ఏమిపట్టనట్లుగా అటవీశాఖ అధికారులు వ్యవహారం,,జాతరకు వచ్చిన భక్తులు పడవేసిన వ్యర్థాలు, ప్లాస్టిక్,,,కంపుకొడుతున్న చెట్లకింద ఏరియా,**
- **అడవుల అభివృద్ధి అంటె ఇదేనేమొ,,,**



**ములు జిల్లా క్రైం ప్రతినిధి,వార్తపత్రి మే 28:** అడవులు అంటె ఆహల్లాద కరం పచ్చని చేట్లు విహరించె విధంగా ఉంటాయి, కాని మేదారం అడవులు అందుకు అనుగుణంగా లేకపోవడం సర్వత్ర ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు, అటవీశాఖ అధికారు తాడ్వాయి ,పస్రా,,మేదారం, విభాగాల అధికాపులు పట్టించుకోక అడవంతా వ్యర్థాలతొ ఆగ మాగంగా మారింది ఆదు ర్వాసన భరించలేనని అడవి తల్లిరోధిస్తుంది, జాతరకు వచ్చిన భక్తులు చెట్లకింద దిగివంటా వార్పు చేసుకుని భోజ నాలుచేసి తినగమిగిలిన అన్నం,కూరలు మేకలు,కోళ్లతోళ్లు పేగులు వ్యర్థాలు పడవేస్తున్నారు, ఇదిలా ఉండగ ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు విస్తర్లు వదిలేస్తున్నారు ఈవ్యర్థాలు పేరుకుపోయాయి శివరాంసాగర్ చెరువు ఆర్టిసి వైజంక్షన్, పడిగాపురం వెళ్లేరోడ్డు జాజురాళ్లగుట్ట ఇక్కడి నుంచి తాడ్వాయికి వచ్చేరోడ్డంతా ఇరువైపుల చెట్లకింద చెత్త,చెదారం వ్యర్థాలు పడి అడవంతా ఆగ మాగం అనేవిధంగా ఉంది,జాతరకు వెల్లిన భక్తులు పడేసిన వ్యర్థపథారథాలు అలాగె ఉంటె మరుసటి రోజువెల్లిన భక్తులు ఆ చెత్త,చెదారంలోనెవంటలుచేయడం,భోజనం చేయడం ఎంతగోరంగా ఉంటుందొ ఒకసారి ఆలోచనచేస్తెనె భయం వేస్తుంది భక్తుల దృష్టి,మన సంతా దేవతలపైన ఉంటుంది కాబట్టి ఈపారిశు ద్యాన్ని భక్తులు పట్టించుకోవ ట్లేదు ,లిఎవరిదీబాద్యత,,ఎందుకింత నిర్లక్షం,మేడారం అడవంతా పారిశుద్యం కుల్లపొడుస్తుందిఎవరిదీ బాద్యతా,ఎందుకింత నిర్లక్షం అని సర్వత్ర ప్రశ్నిస్తున్న రు ఒకసారి అటవీశాఖ ఉన్నతాధికారులు ములుగు గానీ ,,ఏటూరునాగారం గాని పై అధికారులు మేడారం సందర్సిస్తె అడవంతా ఎంతఅందంగా ఉందొ తెలుస్తుంది మాది కాదని గ్రామపంచాయి తీకార్యదర్సి పట్టింపులేనట్లుగ ఉంటారు, మాదికాదని తాడ్వాయిటెరిటోరియల్ విబాగం,,మాదికాదని పస్రాకు స్తుందని మేడారం రేంజి అధికారులు, మాదికాదని పస్రారేంజి అధికారులు కాని పైసలైతె మాదంటు మాదని ఒకరికి తెలువకుండా మరొక రు వస్తుంటారు, అనే ఆరోపన లు స్తున్నాయి

